- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

సోమవారం
06-04-2026

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక :15 పేజీలు : 08 వెల : ₹5/- తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY తెలంగాణ. RNI NO : TGTEL/26/A0738 VOLUME : 01 ISSUE :15 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Namastey Mahaaprabha



## ఉద్యమంలా నీటి భద్రత

- 100 రోజుల స్పెషల్ డ్రైవ్ శ్రీ కాల్వలు, చెరువులు, చెక్ డ్యామ్‌లకు మరమ్మతులు
- సాగునీటి సంఘాలతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

**అమరావతి బ్యూరో : – ఏప్రిల్ 05 (మహాప్రభ )**
నీటి భద్రత సాధిస్తే.. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా చేయటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో వేసవి కంటే ముందు 6 మీటర్లు, వర్షాకాలం సీజన్ పూర్తయ్యే నాటికి 3 మీటర్ల లోతులో భూగర్భ జలాలు అందుబాటులో ఉండాలని ఆయన నిర్దేశించారు. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే 'నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంపై సాగునీటి సంఘాలు, మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఆదివారం నాడు

-మిగతా 3 లో

### అబద్ధాల పునాదుల మీద గెలిచిన

# రేవంత్‌రెడ్డి

## కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత

- నన్ను బీఆర్ఎస్ నుంచి పంపించి ఐదేండ్లయ్యింది
- కోళ్ళ ఫారాలు కూల్చారు.. భూములు గుంజుకున్నరు
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్– ఏప్రిల్ 05 (మహాప్రభ )**
సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాల పునాదుల మీద గెలిచారనీ, ఆ అబద్ధాల పునాదుల మీదనే అయన పాలన కొనసాగిస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఆదివారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా శామిర్‌పేటలోని తన నివాసంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందనీ, మీడియాను మేనేజ్ చేస్తూ, పైకి బుకాయిస్తూ, దబాయిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దోచుకున్నదంతా కక్కిస్తా అని అప్పుడు రేవంత్‌రెడ్డి అనీ,

-మిగతా 3 లో



### నాదర్‌గుల్‌లో రూ.7వేల కోట్ల

## భూకుంభకోణం

- 373 ఎకరాల భూమిని తన్నుకుపోతున్న కాంగ్రెస్ పెద్దలు
- కబ్జా కంపెనీల వెనుక మంత్రి పొంగులేటి కుటుంబం
- అధికార పార్టీ నేతల ఆక్రమణలు హైడ్రాకు కనిపించడం లేదా?
- ఏవీ రంగనాథ్ చర్యలు తీసుకోకుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో అక్కడికి వెళ్తాం
- మాజీమంత్రి హరీశ్‌రావు హెచ్చరిక

**హైదరాబాద్ – ఏప్రిల్ 05 (మహాప్రభ )**
హైదరాబాద్‌లోని నాదర్‌గుల్‌లో రూ.ఏడు వేల కోట్ల విలువైన భూకుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. అక్కడ సర్వేనెంబర్ 613 (కొత్త సర్వే నెంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ పెద్దలు గద్దల్లా తన్నుకుపోతున్నారని అన్నారు. ఈ కుంభకోణం వెనుక ప్రభుత్వ పెద్దలు, మంత్రులున్నారని ఆరోపించారు. అందుకే రక్షకులే భక్షకులుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు.

-మిగతా 3 లో


3 లో

## ఉప్పల్‌లో సన్‌రైజర్స్‌కు నిరాశ..

- బోణీ కొట్టిన పంత్ టీమ్..!
- సన్ రైజర్స్‌పై లక్నో సూపర్ జెయింట్స్ విజయం
- ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో విక్టరీ
- అజేయ హాఫ్ సెంచరీతో జట్టును గెలిపించిన పంత్

### వరుసగా మూడో మ్యాచులో ఓడిన సీఎస్కే


3 లో

# న్యాయస్థానం పవిత్ర ఆలయం

## న్యాయం కోసం అందరూ వచ్చేది ఇక్కడికే

- ప్రార్థనా మందిరాలకంటే పవిత్రం : సీఎం రేవంత్‌రెడ్డి
- నేర్చుకోవడమే న్యాయవ్యవస్థకు దిక్సూచి
- బుద్వేలులో హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- కార్యనిర్వాహక వ్యవస్థతో కలిసి పనిచేయాలి
- అప్పుడే రాజ్యాంగం సజీవం: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

**రాజేంద్రనగర్– ఏప్రిల్ 05 (మహాప్రభ )**
రాజ్యాంగం సజీవంగా ఉండాలంటే న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు తమ లక్ష్యాల విషయంలో ఏకీభవించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలనేవి ఐచ్ఛికం కాదనీ, అత్యవసరమేననీ, వాటిని బలోపేతం చేయటం తప్పనిసరి అని అన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు కృషిని కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని బుద్వేల్‌లో రాష్ట్ర హైకోర్టు జోన్–2 భవన నిర్మాణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి జస్టిస్ సూర్యాకాంత్ శంకుస్థాపన చేశారు.

-మిగతా 3 లో






## దద్దరిల్లిన గల్ఫ్..

- ఇంధన సదుపాయాలే లక్ష్యంగా ఇరాన్ భీకర దాడులు
- కువైట్‌లో పవర్, డీశాలినేషన్ ప్లాంట్లపై క్షిపణులు, డ్రోన్ల వర్షం
- బహ్రెయిన్‌లో ఆయిల్ రిఫైనరీపై దాడి.. పెద్ద ఎత్తున మంటలు
- యూఏఈలో పెట్రో కెమికల్ ప్లాంట్‌పైనా విరుచుకుపడ్డ ఇరాన్
- ఇజ్రాయెల్‌లో డ్రోన్ల ఫ్యాక్టరీ ధ్వంసం
- ఇరాక్‌లో అమెరికా ఎంబసీలపై ఇరాన్ మద్దతు గ్రూపుల దాడి

**టెహ్రాన్, – ఏప్రిల్ 05 (మహాప్రభ )**
పశ్చిమాసియా యుద్ధం రోజురోజుకూ ఉధృతమవుతున్నది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ ఏమాత్రం తలొగ్గడం లేదు. ఇరాన్ దాడులతో ఆదివారం గల్ఫ్ దేశాలు దద్దరిల్లాయి. ఆయా దేశాల్లోని ఇంధన సదుపాయాలే లక్ష్యంగా ఇరాన్ విరుచుకుపడింది. కువైట్, యూఏఈ, బహ్రెయిన్‌లపై డ్రోన్లు, క్షిపణుల వర్షం కురిపించింది. ఇజ్రాయెల్‌పైనా భీకర దాడులు చేపట్టింది. మరోవైపు ఇరాక్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాలే లక్ష్యంగా ఇరాన్ మద్దతు గ్రూపులు దాడులు చేపట్టాయి.

**కువైట్‌లోని విద్యుత్, డీశాలినేషన్ ప్లాంట్లపై దాడి**
కువైట్‌లోని ప్రధాన విద్యుత్తు, డీశాలినేషన్ ప్లాంట్లపై ఇరాన్ డ్రోన్ దాడులకు దిగింది.

-మిగతా 3 లో



## హెర్మూజ్‌ను తెరవండి.. లేదంటే!

- పవర్ ప్లాంట్లు, బ్రిడ్జిలు పేల్చేస్తాం
- చమురు వనరులను స్వాధీనం చేసుకుంటాం
- ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు

**వాషింగ్టన్ - ఏప్రిల్ 05 (మహాప్రభ )**
ఇరాన్‌తో యుద్ధంలో వరుస ఎదురు దెబ్బలు తగులుతుండటంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహనం కోల్పోతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆదివారం ఇరాన్‌పై తీవ్ర పదజాలంతో హెచ్చరికలు చేశారు. హెర్మూజ్ జలసంధిని తెరువకపోతే ఇరాన్‌లోని పవర్‌ప్లాంట్లు, బ్రిడ్జిలను పేల్చివేస్తామని హెచ్చరించారు. ఇది యుద్ధంలో నిర్ణయాత్మక క్షణమని, మరో రెండు రోజుల్లో ఇరాన్‌పై దాడులను ఉధృతం చేస్తామని చెప్పారు. హెర్మూజ్‌ను తెరువాలంటూ ఇరాన్‌ను తీవ్ర పదజాలంతో దూషించారు. లేదంటే మీకు నరకం చూపిస్తానని హెచ్చరించారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నాయని, ఒప్పందం కుదరకపోతే తీవ్ర పర్యవసనాలు ఎదుర్కొనవలసి వస్తుందని స్పష్టంచేశారు.మరికొన్ని గంటల్లో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌లోని కీలక సదుపాయాలను పేల్చివేస్తామని, ఇరాన్ చమురు వనరులను స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు. 48 గంటల్లో హెర్మూజ్ తెరువాలంటూ తాను అల్టిమేటం జారీ చేసినా ఇరాన్ వెనక్కి తగ్గుతున్న సూచనలు కన్పించకపోవడంతో ట్రంప్ తాజా హెచ్చరికలు చేశారు. ఆదివారం గల్ఫ్‌లోని ఇంధన వసతులపై ఇరాన్ విరుచుకుపడింది.

-మిగతా 3 లో

## పశ్చిమ బెంగాల్‌లో మహా జంగిల్ రాజ్ ప్రభుత్వం..

- టీఎంసీ ప్రభుత్వం ప్రజా ధనాన్ని కొల్లగొడుతోంది
- అక్రమ చొరబాటుదారులకు మమత అండగా నిలుస్తోంది
- మాల్దా, సందేశ్‌కాలి ఘటనలు ఆమె ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.
- టీఎంసీ ప్రభుత్వంపై మోదీ ఫైర్



**న్యూఢిల్లీ - ఏప్రిల్ 05 (మహాప్రభ )**
పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీ ప్రభుత్వం ప్రజా ధనాన్ని కొల్లగొడుతోందని విమర్శించారు ప్రధాని మోదీ. ఆదివారం ఆయన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూచ్ బెహర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మహా జంగిల్ రాజ్ నడుస్తోందన్నారు. టీఎంసీ పాలనపై మోదీ మండిపడ్డారు.పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వ పతనం ప్రారంభమైంది. అక్రమ చొరబాటుదారులకు మమత అండగా నిలుస్తోంది. మాల్దా, సందేశ్‌కాలి ఘటనలు ఆమె ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. బెంగాల్‌లో మహా జంగిల్ రాజ్ (ఆటవిక రాజ్యం) నడుస్తోంది. ప్రజా ధనాన్ని టీఎంసీ కొల్లగొడుతోంది. కానీ, మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డ తర్వాత వారు దీనికి తగిన మూల్యం చెల్లించాల్సిందే. జనాభాలో మార్పుల కారణంగా ఒకవైపు మన నేలపైనే స్వేచ్ఛను కోల్పోతున్నాం. ఇంకోవైపు బీజేపీ ఉంది. సొంత నేలపై సగర్వంగా,

-మిగతా 3 లో

## విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

- అసోం సభలో రాహుల్ గాంధీ విమర్శ


3

## పశువులకు డైపర్లు!

- పాక్‌లో విచిత్ర ఘటనలు
- పశువుల పేడపై పన్ను తప్పించుకొనేందుకే

**ఇస్లామాబాద్: – ఏప్రిల్ 05 (మహాప్రభ )**
పాకిస్థాన్‌లో పేడ పన్ను దెబ్బకు విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. బయో గ్యాస్ కార్యక్రమం కోసం 'సుత్రా పంజాబ్' పేరుతో పంజాబ్ సీఎం మర్యం నవాజ్ ప్రతి బర్రెకు దాని యజమాని రోజుకు రూ.30 పన్నుగా

-మిగతా 3 లో



## పెద్ద గుండవెల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కాటమహాదేవునికి ప్రత్యేక పూజలు



**దుబ్బాక - ఏప్రిల్ 05 (మహాప్రభ)**
సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని పెద్ద గుండవెల్లి గౌడ సంఘం అధ్యక్షుడు యాడారం రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మా కుల దైవం కాటమయ్య చేసిన సందర్భంగా గౌడ సంఘ సభ్యులు తరతరాలుగా ఆచారాలను భవిష్యత్ తరాలకు అందించేటకై కాటమయ్య చేసిన సందర్భంగా మా యొక్క తాటి వనంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించి కాటమయ్య శాంతించాలని గౌడ సంఘం సభ్యులు పేర్కొన్నారు. తరతరాల చరిత్రలో తాటి వనంలో వెలసిన కాటమయ్య దేవుని వల్ల ఎల్లమ్మ దేవుని యొక్క కృప ఆశీర్వాదం గౌడ సంఘ సభ్యులకు పొందాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని పెద్ద గుండవెల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు, యాడారం రమేష్ గౌడ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏడారం భాస్కర్ గౌడ్ ,చేపూరి తిరుపతి గౌడ్, పరికిరాజు గౌడ్, చేపూరు బాలా గౌడ్, పరికి బాప గౌడ్, బాలా గౌడ్, రామకృష్ణ గౌడ్,పరికి నరేష్ గౌడ్,పరికి అంజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో కలెక్టర్ కె. హైమావతి ఆకస్మిక తనిఖీ



**సిద్దిపేట, ఏప్రిల్ 5 (మహాప్రభ)**
మిరుదొడ్డి మండలంలోని అల్వాల్ గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. కూరల నాణ్యతను మెరుగుపరచాలని సూచిస్తూ, కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలని, వండిన ప్రతి వంటకం రుచికరంగా ఉండి విద్యార్థులు కడుపునిండా భోజనం చేసేలా చూడాలని వార్డెన్‌కు ఆదేశించారు. వంటగది పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు భోజనం చేసిన వెంటనే పరిసరాలను శుభ్రం చేయాలని స్పష్టం చేశారు.రోజువారీగా విద్యార్థుల హాజరు ఆధారంగా వంట సరుకులు అందించాలని, భోజనం, వసతి, విద్య విషయాల్లో ఎలాంటి రాజీ పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు.

## తీసుకున్న అప్పు చెల్లించాలని బాధితురాలి నిరసన




**పెద్దపల్లి, ఏప్రిల్ 5 (మహాప్రభ)**
పెద్దపల్లి శాంతినగరానికి చెందిన ఒద్దం స్వరూప ఆదివారం తనకు అప్పు తీసుకున్న వారి ఇంటి ముందు ధర్నా చేపట్టింది. అవసరాల నిమిత్తం రెండు సంవత్సరాల క్రితం భార్యాభర్తలు తోడేటి సంధ్య, బాపు తన వద్ద నుండి రూ.43 లక్షలు తీసుకున్నారని, అందులో రూ.20 లక్షలు మాత్రమే చెల్లించారని, మిగతా డబ్బులు అడిగితే దూషిస్తున్నారని ఆమె ఆరోపించింది. రియల్ ఎస్టేట్, బంగారం స్కీం పేరుతో మోసగించారని పేర్కొంటూ పెద్దపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనకు న్యాయం చేసి మిగిలిన డబ్బులు ఇప్పించాలని పోలీసులను స్వరూప వేడుకుంది.

## మేయర్ క్యాంప్ కార్యాలయం ప్రారంభించిన మంత్రి బండి సంజయ్




**కరీంనగర్,ఏప్రిల్ 5 (మహాప్రభ)**
నగరంలోని తీగలగుట్టపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన మేయర్ క్యాంప్ కార్యాలయాన్ని ఆదివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ కొలగని శ్రీనివాస్ కేంద్ర మంత్రికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేసేందుకు ఈ క్యాంప్ కార్యాలయం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, డిప్యూటీ మేయర్, నగర కార్పొరేటర్లు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. నూతన కార్యాలయం ఏర్పాటు పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి రాకతో తీగలగుట్టపల్లి పరిసర ప్రాంతాల్లో కోలాహలం నెలకొంది.

# ఎండ్రియాల్‌లో గొలుసు దొంగ పట్టుబాటు

### ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనమే నేరానికి దారి

**తాడ్వాయి ఏప్రిల్ 5 (మహాప్రభ)**
తాడ్వాయి మండలంలోని ఎండ్రియాల్ గ్రామంలో చోటుచేసుకున్న గొలుసు చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనంతో అప్పులపాలైన యువకుడు కత్తితో బెదిరించి బంగారు గొలుసు దోచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. ఈ నెల 2వ తేదీ ఉదయం సుమారు 4 గంటల సమయంలో బాణాల అనసూయ అనే మహిళ ఇంటి ముందు పనులు చేస్తుండగా, మాస్క్ ధరించిన వ్యక్తి కత్తితో బెదిరించి ఆమె మెడలోని సుమారు మూడు తులాల బంగారు గొలుసును తెంపుకుని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర ఐపీఎస్, ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశారు. సీసీ కెమెరా దృశ్యాలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా




నిందితుడు అదే గ్రామానికి చెందిన బాణాల తిరుపతి రెడ్డి అని గుర్తించారు. అనంతరం కృష్ణాజివాడి బస్‌స్టాండ్ వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌లకు బానిసై డబ్బులు కోల్పోయి అప్పులపాలైనట్లు, ముందస్తు ప్రణాళికతోనే ఈ దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి సుమారు 30 గ్రాముల బంగారు గొలుసు (రెండు ముక్కలు), నేరానికి




ఉపయోగించిన కత్తి, స్కార్ఫ్, అలాగే ఘటన సమయంలో ధరించిన దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని పోలీసులు సూచించారు. కేసును త్వరితగతిన ఛేదించిన సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐలు నరేష్, ఉస్మాన్‌తో పాటు సిబ్బందిని ఎస్పీ అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు.

# దేవరకొండలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**దేవరకొండ ఏప్రిల్ 5 ( మహాప్రభ )**
మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వస్కుల కృష్ణయ్య , బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను అనుసరించాలని సూచించారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన మహానేతగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో




ఆయన పాత్ర కీలకమైందని, ఆయన చూపిన మార్గంలో నడిస్తే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో అనేక కీలక పదవులు నిర్వహించి దేశానికి విశిష్ట సేవలు అందించిన నాయకుడిగా బాబు జగ్జీవన్ రామ్ నిలిచారని తెలిపారు. కేంద్ర మంత్రిగా వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలక నిర్ణయాలు తీసుకుని దేశ అభివృద్ధికి తోడ్పడ్డారని గుర్తు చేశారు. ముఖ్యంగా రక్షణ మంత్రిగా దేశ భద్రతను బలోపేతం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఉప ప్రధాని హోదాలో కూడా దేశ పరిపాలనలో కీలక పాత్ర పోషించి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్. రాకేష్. జోసెఫ్. రాజు. శ్రీరాములు. కిరణ్. లాగరస్. ప్రణయ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# కామారెడ్డిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా

**కామారెడ్డి, ఏప్రిల్ 5: (మహాప్రభ)**
జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశానికి బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను అనుసరించాలని సూచించారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన మహానేతగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో ఆయన పాత్ర కీలకమైందని, ఆయన చూపిన మార్గంలో నడిస్తే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో అనేక కీలక పదవులు నిర్వహించి దేశానికి విశిష్ట సేవలు అందించిన నాయకుడిగా బాబు జగ్జీవన్ రామ్ నిలిచారని తెలిపారు. కేంద్ర మంత్రిగా





వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలక నిర్ణయాలు తీసుకుని దేశ అభివృద్ధికి తోడ్పడ్డారని గుర్తు చేశారు. ముఖ్యంగా రక్షణ మంత్రిగా దేశ భద్రతను బలోపేతం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఉప ప్రధాని హోదాలో కూడా దేశ పరిపాలనలో కీలక పాత్ర పోషించి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో ఎన్వీ గిరి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, సంఘాల ప్రతినిధులు కొత్తపల్లి మల్లన్న, పర్కి ప్రేమ్ కుమార్, కొత్తోల్ల గంగారం, క్యాతం సిద్దిరాములు, ఆకుల బాబు, దుభాసి నరేందర్, బట్ట వెంకట రాములు, బట్టంకి బాలరాజు, శివరాములు, వేముల బలారం బాలమణి, గణేష్ నాయక్, సంపత్, గడ్డం బిక్కనూర్ యాదయ్య, బోలేశ్వర్, గైని రాజు, సంఘి రాజలింగం, ఎర్ర శివరాజ్, రాజనర్స్, చాకలి రాజయ్య, నీల నాగరాజు, విట్టల్ ముదిరాజ్, జీవిఎం విట్టల్, రాజ్‌కుమార్, సాయి గౌతమ్, కోగల వెంకట్, లక్ష్మి, జంగం శ్రీశైలం, చిట్యాల సాయన్న, పత్రి అశోక్, కంకణాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

### మాజీ జెడ్పీటీసి తానాజీ రావు ధ్వజం

**గాంధారి ఏప్రిల్ 5 (మహాప్రభ)**
తెలంగాణ సాధించిన, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండించిన గజ్వేల్ లో కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ శ్రేణుల దాడి హేయమైన చర్య ఒక మాజీ ముఖ్య మంత్రి, ప్రతి పక్ష నేత కార్యాలయం పైనే దాడి చేస్తే సామాన్య ప్రజల



పరిస్థితి ఏంటి? తెలంగాణ లో శాంతి భద్రతలు క్షీణించాయని చెప్పడానికి ఈ దాడి నిదర్శనం. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దౌర్జన్యం చేస్తుంటే పోలీసులు ఏమి చేస్తున్నారు. దాడి చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిషత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నేత మాజీ జెడ్పీటీసి తానాజీ రావు, వ్యక్తం చేశారు.

## ఆర్సీబీతో మ్యాచులో 43 రన్స్ తేడాతో ఓటమి

- పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానానికి చేరిన ఆర్సీబీ



**న్యూఢిల్లీ**
డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. ఐపీఎల్ 2026లో అదరగొడుతోంది. వరుసగా రెండో మ్యాచులో గెలిచింది. ఆదివారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచులో 43పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఐపీఎల్ 2026 పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానానికి చేరింది. ఓటముల హ్యాట్రిక్ నమోదు చేసిన చెన్నై సూపర్ కింగ్స్.. టేబుల్‌లో అట్టడుగు స్థానాన్ని పదిలం చేసుకుంది. ఇక ఈ మ్యాచ్ ఫలితంతో ఐపీఎల్‌లో ఆర్సీబీ వరుసగా నాలుగో మ్యాచులో సీఎస్కేను ఓడించింది.

## హెర్ముజ్‌ను తెరవండి.. లేదంటే!

మొదటి తరువాయి

**టెహ్రాన్‌పై అమెరికా భీకర దాడులు**
ఇరాన్‌పై ఆదివారం అమెరికా భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన కీలక మిలిటరీ నాయకులు మరణించినట్టు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. 'టెహ్రాన్‌పై భీకర దాడులు జరిగాయి. ఇరాన్‌ను అవివేకంగా నడిపించిన అనేక మంది మిలిటరీ నాయకులు ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు' అని ట్రూత్ సోషల్‌లో ఆయన రాసుకొచ్చారు. అయితే వారు ఎవరన్నది మాత్రం ఆయన వెల్లడించలేదు. దాడికి సంబంధించిన వీడియోలను కూడా ఆయన పోస్ట్ చేశారు. అయితే ట్రంప్ ప్రకటనపై ఇరాన్ స్పందించలేదు.

## పశ్చిమ బెంగాల్‌లో మహా జంగిల్ రాజ్ ప్రభుత్వం..

మొదటి తరువాయి

తలెత్తుకుని నిలబడగల ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుంది. ఒకవైపు సిండికేట్ పాలనలో ఆస్తుల్ని కోల్పోతామనే భయం. ఇంకోవైపు తమ భూమిపై యాజమాన్య హక్కులు కల్పించగలదనే విశ్వాసం ఇవ్వగల పార్టీ" అంటూ బీజేపీ గురించి మోదీ చెప్పారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మోదీ తెలిపారు. అక్రమ చొరబాటుదారుల్ని రక్షించేందుకే మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం 'సర్'ను అడ్డుకుంటోందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని, ఈ ఎన్నికలు పశ్చిమ బెంగాల్ భవిష్యత్‌ను నిర్ణయిస్తారన్నారు. ఎన్నికల రోజు టీఎంసీకి భయపడవద్దని మోదీ ప్రజలను కోరారు. ఈ ఎన్నికలు బెంగాల్ ప్రజల్లోని భయాన్ని బయటకు తొలగిస్తాయని అభిప్రాయపడ్డారు. ఇటీవల జడ్జీలు, పౌరులు ఎలా ఇబ్బంది పడ్డారో ప్రజలు చూశారని మోదీ అన్నారు. బెంగాల్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఏప్రిల్ 23, 29 తేదీల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి.

## పశువులకు డైపర్లు!

మొదటి తరువాయి

చెల్లించాలని ఆదేశించారు. పాకిస్థానీలు దీన్ని పేడ పన్నుగా పిలుస్తున్నారు. 168 పశువుల కాలనీల్లోని 50 లక్షల జీవాలపై ఈ పన్ను పడనుంది.పన్ను ద్వారా రూ.450 కోట్లను సమీకరించాలని ప్రభుత్వం భావిస్తున్నది. దీంతో కొందరు యజమానులు బర్రెలకు జీరో-వేస్ట్ ఆహారాన్ని అందిస్తున్నారు. మరికొందరు తమ పశువులకు డైపర్లు తొడగడం ప్రారంభించారు. 'పశువుల పేడపై పన్ను వేసినప్పుడు.. మనుషుల మలం పైనా పన్ను వేయకుండా ఉండరు' అనే మాటలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## నాదర్‌గుల్‌లో రూ.7వేల కోట్ల భూకుంభకోణం

మొదటి తరువాయి

ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములుగా ప్రకటించాలని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు లేఖ రాస్తే నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో ప్రభుత్వ భూములుగా అసెంబ్లీలో ప్రకటించి ఏపీఐఐసీకి అప్పగించారని గుర్తు చేశారు. కౌసల్య, మమత వంటి మహిళా రైతులు 40 ఏండ్లుగా ఆ భూమినే నమ్ముకుని బతుకుతున్నారని వివరించారు. వారికి రూ.ఐదు లక్షలు, రూ.పది లక్షలు ఆశ చూపి వెళ్లగొట్టాలని చూస్తున్నారనీ, బోర్లు, కంచెలను ధ్వంసం చేశారని అన్నారు. నాదర్‌గుల్ భూములు శివరాజ్ బహదూర్‌వేనని ఆయన చెప్పినా 2005లోనే ఆర్డీవో ప్రభుత్వ భూమి అని స్పష్టం చేశారని చెప్పారు. 2017లో హైకోర్టు కూడా ఇది ప్రభుత్వ భూమి అంటూ చెప్పిందన్నారు. ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి 373 ఎకరాలుండే అవకాశం లేదనీ, అయినా 2016లో శివరాజ్ బహదూర్ ఆ భూములను ఆల్ఫా, ఒమేగా, యునిటెక్ కంపెనీలకు విక్రయించారని అన్నారు. చట్టంలోని సెక్షన్ ఎనిమిది, సెక్షన్ 17 ప్రకారం ల్యాండ్ సీలింగ్ డిక్లరేషన్ ఇవ్వకుండా భూములను అమ్మే హక్కు లేదన్నారు. ఆ విక్రయాలు చెల్లవనీ, ఇది సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉంటుందని కందుకూరు ఆర్డీవో తేల్చిచెప్పారని గుర్తు చేశారు. ఆర్డీవో నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆ కంపెనీలు హైకోర్టుకు వెళ్తే ఆర్డీవో నిర్ణయమే సరైనదనీ, ఆ భూముల క్రయవిక్రయాలు చెల్లవని సింగిల్ బెంచ్, డివిజన్ బెంచ్ స్పష్టం చేశాయని వివరించారు. అమ్మిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వాళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లారనీ, ప్రస్తుతం జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ప్రసన్న ధర్మాసనం వద్ద ఆ కేసు మంగళవారం విచారణకు రానుందని అన్నారు. భూభారతి పోర్టల్‌లో చూసినా అది ప్రభుత్వ భూమి ప్రొహిబిటెడ్ ల్యాండ్‌గానే చూపిస్తోందని వివరించారు.

## ఉద్యమంలా నీటి భద్రత

మొదటి తరువాయి

టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయతీరాజ్, అటవీ, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా ఈ జల సంరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సిఎం చంద్రబాబు సూచించారు. నీటి సంరక్షణ-జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ఆయన ప్రకటించారు. సాగునీటి సంఘాలు కేంద్రీకృతంగా యాక్షన్ ప్లాన్ అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కార్యక్రమ నిర్వహణ చేపట్టే కీలక బాధ్యతలు అప్పగించారు. నీటి భద్రత అంశంలో ప్రజలను భాగస్వాములను చేయాలని, ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మలచాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు నాలుగు దశల కార్యాచరణను ముఖ్యమంత్రి ప్రకటించారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు పనుల గుర్తింపు, ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు అనుమతులు, ఏప్రిల్ 21 నుంచి జులై 9వ తేదీ వరకు పనులను చేపట్టడం, జులై 10 నుంచి 14వ తేదీ వరకూ పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికల సమర్పణ ఉండాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ విధానపరమైన అంశాలను పర్యవేక్షించాలన్నారు. సాగునీటి సంఘాలు దీనికి చోదక శక్తిగా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,697 గ్రామాల్లో భూగర్భ జలాల ఎద్దడి ఉన్నట్టు గుర్తించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# ఉప్పల్‌లో సన్‌రైజర్స్‌కు నిరాశ..

- -బోణీ కొట్టిన పంత్ టీమ్..!
- -సన్ రైజర్స్‌పై లక్నో సూపర్ జెయింట్స్ విజయం
- -ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో విక్టరీ
- -అజేయ హాఫ్ సెంచరీతో జట్టును గెలిపించిన పంత్

**న్యూఢిల్లీ**
ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో రిషభ్ పంత్ సారథ్యంలోని లక్నో సూపర్ జెయింట్స్ బోణీ కొట్టింది. ఆదివారం సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచులో 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్‌ను కెప్టెన్ రిషభ్ పంత్ ఆదుకున్నాడు. అజేయ హాఫ్ సెంచరీతో మరో బంతి మిగిలి ఉండగానే జట్టును గెలిపించాడు. ఈ ఓటమితో సన్ రైజర్స్ మూడు మ్యాచులలో రెండో ఓటమిని చవిచూసింది.157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్‌కు ఓపెనర్లు ఎయిడెన్



మార్క్రమ్ (45), మిచెల్ మార్ష్ (14) మంచి ఆరంభాన్ని ఇచ్చారు. తొలి వికెట్‌కు 37 పరుగులు జోడించారు. గత మ్యాచులో ఓపెనర్‌గా వచ్చిన రిషభ్ పంత్ ఈ మ్యాచులో వన్ డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. సాధించాల్సిన స్కోరు పెద్దగా లేకపోవడంతో ఆచీతూచీ బ్యాటింగ్ చేశాడు. భారీ షాట్లకు పోకుండా.. సమయోచితంగా జట్టును నడిపించాడు. అయితే చివర్లో ఆయుశ్ బదోనీ (12), నికోలస్ పూరన్ (1), అబ్దుల్ సమద్ (16) త్వరగా ఔట్ కావడంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. చివరి ఓవర్‌లో లక్నో విజయానికి 9 పరుగులు అవసరం అయ్యాయి. తొలి రెండు బంతులను బౌండరీకి తరలించిన పంత్.. మ్యాచ్‌ను సన్ రైజర్స్‌కు దూరం చేశాడు. ఐదో బంతికి మరో సింగిల్ తీసి.. మ్యాచ్ ముగించాడు. 50 బంతుల్లో 68 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. ఒంటి చేత్తో జట్టును గెలిపించాడు. ఈ విజయంతో లక్నో.. ఐపీఎల్ 2025 పాయింట్స్ టేబుల్‌లో బోణీ కొట్టింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. ఓ దశలో సన్ రైజర్స్.. 26 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఈ సమయంలో హెన్రిచ్ క్లాసెన్ (41 బంతుల్లో 62 రన్స్), నితీశ్ కుమార్ రెడ్డి (33 బంతుల్లో 56 రన్స్) చేయడంతో కోలుకుని.. పోరాడే లక్ష్యాన్ని నిర్దేశించింది.

## దద్దరిల్లిన గల్ఫ్..

మొదటి తరువాయి

ఈ విషయాన్ని ఆ దేశ విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదివారం వెల్లడించింది. ఈ దాడులతో ఆ ప్లాంట్లకు భారీగా నష్టం ఏర్పడిందని, దీంతో రెండు విద్యుత్తు ఉత్పత్తి యూనిట్లను మూసివేశామని, అయితే ఇందులో ఎవరూ మరణించడం కానీ, గాయపడటం కానీ జరగలేదని తెలిపారు. కువైట్‌లోని ప్రభుత్వ కాంప్లెక్స్‌పై కూడా ఆదివారం డ్రోన్ దాడి జరిగింది. ఈ కాంప్లెక్స్ చమురు మంత్రిత్వ శాఖ, కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఉన్నట్టు స్థానిక మీడియా తెలిపింది. దాడుల నేపథ్యంలో సిబ్బందిని ఇంటి వద్ద నుంచే విధులు నిర్వహించాలని ఆదేశించామని అధికారులు తెలిపారు. తమ దేశంలోకి దూసుకొస్తున్న క్షిపణులు, డ్రోన్లను చాలావరకు నిరోధించినట్టు కువైట్ మిలిటరీ ప్రకటించింది. అధికారులు జారీ చేసే భద్రతా మార్గదర్శకాలను పౌరులు తప్పనిసరిగా పాటించాలని కోరింది. డ్రోన్ దాడిలో తమ షువైక్ చమురు క్షేత్రం మంటల్లో చిక్కుకుందని కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ తెలిపింది. మంటలను అత్యవసర బృందాలు అదుపు చేస్తున్నాయని, జరిగిన నష్టాన్ని



అంచనా వేస్తున్నట్టు కువైట్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. శుక్రవారం మినియా అల్ అహ్మదీ చమురు శుద్ధి కర్మాగారంపై దాడి తర్వాత ఇరాన్ తన దాడులను కొనసాగిస్తూనే ఉందని పేర్కొన్నది.

**బహ్రెయిన్‌లో బాప్కో ఎనర్జీస్‌పై దాడి**
బహ్రెయిన్‌లోని అతిపెద్ద రిఫైనరీ అయిన బాప్కో ఎనర్జీస్ నిర్వహిస్తున్న సదుపాయంలోని ఒక స్టోరేజ్ ట్యాంక్‌పై ఆదివారం ఇరాన్ క్షిపణితో దాడి జరిపింది. దాడిలో ఆ ప్రదేశంలో భారీగా ఎగసిపడుతున్న మంటలు, నల్లటి పొగతో నిండిన వీడియోను ఇరాన్ ప్రభుత్వ మీడియా ప్రసారం చేసింది. 10 సెకన్ల ఈ క్లిప్‌లో తొలుత అక్కడ భారీ పేలుడు సంభవించి ఆ ప్రదేశం అగ్నిగోళంగా మారిపోయింది. ఆ తర్వాత భారీగా ఎగసిపడ్డ మంటలు, నల్లటి పొగ కన్పించాయి. కాగా, దాడి ప్రమాదాన్ని పసిగట్టి సైరన్లు మోగించి పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు బహ్రెయిన్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. గత నెలలో కూడా ఇరాన్ ఈ ప్రదేశంపై దాడి చేసినట్టు అధికారులు తెలిపారు. గత 24 గంటల్లో తమపై 13 డ్రోన్లతో దాడి జరిగినట్టు బహ్రెయిన్ వెల్లడించింది.

**అమెరికా ఎంబసీకి భారీగానే నష్టం**
రియాద్‌లోని యూఎస్ ఎంబసీపై ఇరాన్ గత నెలలో చేసిన డ్రోన్ దాడిలో గతంలో పేర్కొన్న దానికన్నా భారీగానే నష్టం జరిగిందని అమెరికా మాజీ అధికారులను ఉటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ (డబ్ల్యూఎస్‌జే) తెలిపింది. ఈ దాడి లో ఇరాన్ రాయబారి క్వార్టర్స్‌తో పాటు కార్యాలయం కూడా పూర్తిగా ధ్వంసం అయింది. మూడంతస్తుల భవనం తీవ్రంగా దెబ్బతింది. మరోవైపు, ఇరాక్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాలపై ఇరాన్ మద్దతు గ్రూపులు దాడులు చేసినట్టు అమెరికా ఎంబసీ తెలిపింది.

## న్యాయస్థానం పవిత్ర ఆలయం

మొదటి తరువాయి

ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలో నే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా కేంద్రాలన్నింటినీ సకల సౌకర్యాలతో ఒకే ప్రాంగణంలో నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించటం అభినందనీయమన్నారు. న్యాయవ్యవస్థ తన సొంత నిబంధనల ప్రకారం, తన సొంత పరిధిలో పనిచేస్తుందని చెప్పారు. మనం సిద్ధాంతం నుంచి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుందనీ, నేర్చుకోవడం మానేస్తే న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆగిపోతుందని వివరించారు. హైకోర్టు ఆడిటోరియంలో జిల్లాల న్యాయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. మూడు అంతస్తుల్లో నిర్మిస్తున్న సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదనీ, భద్రపరిచిన, అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పునూ బలోపేతం చేస్తాయని చెప్పారు. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వటం హర్షణీయమంటూ ప్రభుత్వ ప్రణాళికను ప్రసంసించారు. సుస్థిర మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారన్నారు. ఈ భవనం తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం కాబట్టి ఈ భూమిని గౌరవించాలని సూచించారు. కొత్త భవనం కోసం వందెకరాలు కేటాయించడమేగాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ.2,500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సీజేఐ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే వందేండ్ల పాటు సేవలందించేలా రూపొందించిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేండ్లలో పూర్తవుతుందని చెప్పారు. 2024లో శంకుస్థాపన చేసిన జోన్-1 పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, జోన్-2 కూడా మరో కీలకమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పీఎస్ నరసింహ, ఉజ్జల్ భూయాన్, ఎస్వీ భట్టి, అలోక్ అరధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్‌కుమార్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, రోడ్లు, భవనాల శాఖ సెక్రెటరీ వికాస్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌జీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ భవన నిర్మాణ డ్రాయింగ్‌లు, కోర్టు నమూనాలను సీజేఐ, సీఎం తదితరులు పరిశీలించారు.

**ప్రార్థనా మందిరాలకంటే పవిత్రం :** సీఎం రేవంత్‌రెడ్డి
కోర్టును నిర్మిస్తే ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించినట్టే. గుడి, మసీదు, చర్చి కంటే ఎక్కువగా అన్ని మతాల వారందరికీ ఇది ఒక పవిత్రమైన ప్రదేశం. తన ప్రజా జీవితంలో ఈ శంకుస్థాపన సందర్భాన్ని ఒక అరుదైన, చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది. ఏ నాయకుడి జీవితంలోనైనా కోర్టు సముదాయాన్ని నిర్మించటమనేది అరుదుగా జరుగుతుంది. శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు స్వయంప్రతిపత్తితో, పరస్పర ఆధారితాలుగా గౌరవంతో పనిచేస్తాయి. సామాన్య పౌరుడు న్యాయం కోసం తట్టే చివరి ద్వారం, ఆఖరి ఆశ్రయం న్యాయస్థానమే. నూతన హైకోర్టు సముదాయం న్యాయానికి ప్రతీకగా, ప్రజాస్వామ్యానికి క్రియాశీల జీవనాడిగా నిలవాలి. రాబోయే వందేండ్లపాటు పేదలు, బలహీనులు, గొంతులేనివారు, అణగారిన వారు తమ వాణిని వినిపించుకోవడానికి వీలుగా ఈ న్యాయ దేవాలయం తన సేవలందించాలి. ప్రజాస్వామ్య విలువలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. న్యాయవ్యవస్థకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించటమనేది కార్యనిర్వాహకవర్గం ముఖ్యమైన బాధ్యత. కోర్టులోని అన్ని విభాగాలు పరస్పర గౌరవంతో కలిసికట్టుగా పనిచేయాలి. ఘర్షణలకు దూరంగా ఉండాలి. తీర్పులు, తీర్మానాలకే కాకుండా, న్యాయవ్యవస్థ పరిశీలనలు, అభిప్రాయాలను కూడా గౌరవిస్తాం. హైదరాబాద్‌లోని ప్రస్తుత హైకోర్టు భవనానికి చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉన్నప్పటికీ అది వ్యాజ్యదారులు, న్యాయవాదులు, సిబ్బంది అవసరాలను ముమ్ముందు తీర్చలేవు. అందువల్లే అత్యాధునిక ప్రాంగణాన్ని నిర్మించేందుకు సంకల్పించాం.

## విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

**అసోం సభలో రాహుల్ గాంధీ విమర్శ**



గౌహతీ : ప్రజల మధ్యన విభజన తీసుకొచ్చి రాజకీయ లబ్ది పొందేందుకు బీజేపీ విద్వేషం వ్యాప్తి చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యం లో అసోంలోని బిశ్వనాథ్ చరియాలీలో ఆదివారం నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను విద్వేషం విరజిమ్మే నేతగా ఆయన పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే.. హిమంత క్షమాపణలు కోరినా.. వదిలిపెట్టబోమని, చట్టపరంగా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని రాహుల్ అన్నారు. హిమంతను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా రాహుల్ పేర్కొన్నారు. అసోంకు చెందిన సుప్రసిద్ధ గాయకుడు, కీర్తిశేషులు జుబిన్ గర్గ్.. రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారన్నారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ భావజాలం కూడా అలాంటిదేనని, ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే తమ సిద్ధాంతమని తెలిపారు. అస్సాంలో తాము అధికారంలోకి వస్తే.. జుబిన్ మృతి కేసులో దోషులను 100 రోజుల్లోగా శిక్షిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని ఆరు సామాజిక తరగతులకు షెడ్యూలు తెగ (ఎస్టీ) హోదా ఇస్తామని, తేయాకు కార్మికులకు రోజుకు రూ.450 చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అబద్ధాల పునాదుల మీద గెలిచిన రేవంత్‌రెడ్డి

మొదటి తరువాయి

ఇప్పుడు ఎందుకు కక్కించడం లేదని ప్రశ్నించారు. సీఎం భక్వాస్ మాటలు మాట్లాడుతున్నారనీ, భూములు అన్యాక్రంతమవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. తనను కేసీఆర్ బీఆర్ఎస్ నుంచి బయటికి పంపించి ఐదేండ్లు అవుతుందనీ, ఇప్పుడు తాము పార్టీ మారుతున్నానని కొంతమంది పోస్టర్లు వేస్తున్నారని ఖండించారు. పార్టీలు మారడం బట్టలు మార్చినంత ఈజీ కాదనీ, తానే పార్టీలు మారకూడదనే సందేశం ఇచ్చినట్టు తెలిపారు. 25 ఏండ్లు బీఆర్ఎస్‌లో ఉన్నందుకు అత్యధికంగా పరిచయం ఉన్నవారు, అభిమానించేవారు ఆ పార్టీలో ఇంకా ఉన్నారని చెప్పారు. తనను పోగొట్టుకుని కేసీఆర్ తప్పు చేశారని ప్రజలు అంటున్నారనీ, పెద్ద ఎత్తున చర్చ జరుగుతుందన్నారు. మళ్ళీ వీరందరూ కేసీఆర్‌తో కలుస్తారనే చర్చ జరుగుతోందనీ, ఇందులో నిజం లేదన్నారు. తనను బీఆర్ఎస్‌లో బర్తరఫ్ చేయడమే కాకుండా ఇబ్బందులు పెట్టారని గుర్తు చేశారు. కోళ్ళ ఫార్మ్‌లు కూల్చారనీ, భూములు గుంజుకున్నారనీ, తాను లీగల్‌లుగా కొనుక్కున్నవి సైతం చెరబట్టారనీ, ఈ విషయమై సీఎంకు లేఖ రాస్తానని తెలిపారు. బీజేపీ ఎంపీలు ఆరు మంది ఉన్నారనీ, తమ ఎమ్మెల్యేలతో కలిసి కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిదిలో జరిగే ఎన్నికలపై సర్వేలు చేస్తున్నామనీ, తప్పకుండా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను ఓడించేందుకు కాంగ్రెస్‌లోకి వెళ్లి ఉంటే మంత్రినో, డిప్యూటీ సీఎంనో అయి ఉండేవాడిని అని తెలిపారు. తాను పదవుల కోసం పాకులాడననీ, తన పట్ల చిల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు.

# సంపాదకీయం

## గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి !




రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ...ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఎపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ధి చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రమాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గుతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి సృాద్యం కాగలదు.ం

# హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈ రోజు మెదక్ బంద్.

**మెదక్ జిల్లా -05ఏప్రిల్ (మహాప్రభ )**

బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ మాట్లాడుతూ మెదక్ పట్టణం గాంధీనగర్ కాలనీ హనుమాన్ దేవాలయం లోని హనుమాన్, శివలింగం మరియు దేవతల విగ్రహాలపై అక్సర్ అనే ముస్లిం వ్యక్తి మూత్ర విసర్జన చేసి హిందువుల ఆరాధ్య దైవాలను అవమానించడం జరిగింది గత వారం రోజులుగా హిందూ దేవాలయ పై దాడులు జరగడం జరిగింది.మంబోజీపల్లి హనుమాన్ దేవాలయం పై ఇదేవిధంగా మూత్ర విసర్జన చేయడం మరియు అవుసులపల్లి గ్రామలో దేవీ దేవతల విగ్రహాలను ధ్వంసం చేయడం ఈరోజు గాంధీనగర్ హనుమాన్ దేవాలయ విగ్రహాలపై మూత్ర విసర్జన చేయడం



జరిగింది. ఇప్పటివరకు అవుసులపల్లి విగ్రహాల ధ్వంసం పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఎవరిని నిందితులుగా గుర్తించకపోవడం వల్లనే ఈరోజు హనుమాన్ దేవాలయంపై దాడి జరిగిందని ఇప్పటికైనా అవుసులపల్లి నిందితులను గుర్తించి ఇలాంటి ఘటనలు మెదక్ పట్టణంలో జరగకుండా చూసుకోవాలని హిందువుల మనోభావాలు దెబ్బ తీసే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని ఎడల మెదక్ పట్టణంలో హిందూ ఐక్యత చూపించేలా ఉద్యమం చేపడతామని హెచ్చరించడం జరిగిందని.హిందూ బంధువులు రేపటి మెదక్ బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొని హిందువుల ఐక్యత చాటాలని తెలియజేయడం జరిగింది...గాంధీనగర్ కౌన్సిలర్ శశాంక్, రితీష్, రమేష్,లోకేష్ సంతోష్ బజరంగ్దళ్ నాయకులు పృధ్వి వంశీ బీజేవైఎం నాయకులు సాయి బబ్లు చందు మరియు గాంధీనగర్ హిందూ యువకులు పాల్గొనడం జరిగింది...

# దుబ్బాక అక్రమ ఇసుక రవాణా పై టాస్క్ ఫోర్స్ దాడి మూడు ట్రాక్టర్లు సీజ్

**దుబ్బాక – ఏప్రిల్ 05 (మహాప్రభ )**


దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చీకోడ్ గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను టాస్క్ ఫోర్స్ బృందం మరియు దుబ్బాక పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు భూంపల్లి మండలం బొప్పాపూర్ అక్బర్ పేట వాగు నుండి పెద్ద చీకోడ్ కు గ్రామానికి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా ఈ దాడులు నిర్వహించారు. పట్టుబడిన నిందితులు మరియు వాహనాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1) నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్ గవ్వల సుధాకర్ (డ్రైవర్ మరియు యజమాని) బొప్పాపూర్ భూంపల్లి

2)బS 36 A0708 ఏదుగల ప్రభు,డ్రైవర్ పర్శ









యాదగిరి

3) T/R నంబర్ గల ట్రాక్టర్ విష్ణువర్ధన్( డ్రైవర్), అరిగే కృష్ణ (యజమాని) పట్టుబడిన మూడు ఇసుక ట్రాక్టర్లను దుబ్బాక ఎస్ ఐ, కీర్తి రాజు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. నీ ప్రాంతంలో ఏదైనా అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే , వెంటనే టాస్క్ ఫోర్స్ నెంబర్ 8712667447 కు ఫోన్ చేసి సమాచారం అందించగలరని, మీ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడుతాయి , ప్రకృతి సంపదను అక్రమంగా దోచుకుంటే కఠిన చర్యలు తప్పువని, ప్రభుత్వ అనుమతి లేకుండా వాగులు , చెరువుల నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా దుబ్బాక ఎస్ ఐ, కీర్తి రాజు హెచ్చరించారు.

# రేషన్ షాపుల బియ్యం తూకాల పరిశీలన

**-నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం**
**-అత్యంత పారదర్శకంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ పంపిణీ.**
**-జిల్లాలో 520 రేషన్ దుకాణాలు**
**-పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం పటిష్ట చర్యలు**
**-ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా, గందరగోళానికి లోనుకాకుండా, ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే (03) నెలల రేషన్ సరుకులను పొందాలి.**
**-ఏప్రిల్, మే, జూన్ (3) నెలల రేషన్ సరఫరా ఈ నెల 30 వరకు పంపిణి**
**-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**మెదక్ జిల్లా -05ఏప్రిల్ (మహాప్రభ).**

మెదక్ జిల్లాలో చౌక దుకాణాల పనితీరు ఆదర్శంగా ఉందని నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత,



జవాబుదారీతనం క్షేత్రస్థాయిలో కనపడుతుందని, పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ఎలాంటి వదంతులు అసత్య ప్రచారాలు నమ్మకుండా ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే మూడు నెలల రేషన్ ఈ నెల 30 వరకు పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పత్తి నగర్ ప్రాంతంలో షాప్ నెంబర్ –04 చౌక ధరల దుకాణాన్ని కలెక్టర్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, పౌరసరఫరాల ఇన్స్పెక్టర్ నరసింహులు, సిబ్బంది నాగరాజు, తో కలిసి ఆదివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ ను తూకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ సిబ్బంది సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దేశ ప్రజల సంక్షేమం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి

**-జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.**
**-నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు,అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు కుల సంఘం నాయకులు.**

**మెదక్ జిల్లా -05ఏప్రిల్ (మహాప్రభ )**

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.

మెదక్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేత అని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన నిబద్ధత, నిజాయితీ, ప్రజాసేవా తపన ప్రతి నాయకుడికి ఆదర్శమని, యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు,తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ డి సంజీవ్, వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురూ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజు, వివిధ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు తండాలో నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం

**మర్రిగూడ, -05ఏప్రిల్ (మహాప్రభ )**

మర్రిగూడ మండల తూర్పు తండా ప్రజల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గత ఏళ్లుగా పనికిరాకుండా ఉన్న గ్రామ బోరుకు నూతన మోటార్‌ను ఆదివారం గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.త్రాగునీటి



సరఫరా పునరుద్ధరించడంతో తండా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సర్పంచ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని గ్రామస్తులు ప్రశంసించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు నల్ల చంద్రశేఖర్ గౌడ్, ముద్దం శ్రీరాములు గౌడ్, గ్రామస్థులు భీమ్ జి, పరమేష్, కుమార్, తరుణ్, సంతోష్, మోహన్, సక్కు, చందూ, బోయపల్లి శ్రీరాములు గౌడ్, వీరమళ్ళ గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



**మెదక్ ఏప్రిల్ 5,(మహాప్రభ)**
మెదక్ పట్టణంలోని గోల్కొండ వీధిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బాబు జగ్జీవన్ రామ్ కార్యవర్గ సభ్యుడు గిద్దకింది ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా ఎన్నికై, అనంతరం కార్మిక, రైల్వే తదితర కీలక శాఖల్లో మంత్రి పదవులు నిర్వహించి, ఉప ప్రధానిగా దేశానికి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. దేశ పరిపాలనలో ఆయన చూపిన దక్షత భారతదేశానికి మార్గదర్శకంగా నిలిచిందని, కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు లక్ష్మణ్ కుమార్, చిరంజీవి, సురేష్, బంటు, రోహిత్, నాగేంద్రబాబు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## దేశమే ప్రథమం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా.



**గడ్డి అన్నారం -5 ఏప్రిల్ (మహాప్రభ)**
భారతీయ జనతా పార్టీ బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశమే ప్రథమం అనే మహత్తర సంకల్పంతో పార్టీ 47వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా స్థానికంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈ రోజు ఉదయం బీజేపీ నాయకులు బద్దం సృజన ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి నివాసంలో బూత్ నెం. 561 వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బద్దం సృజన ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మాతృభూమి సేవ, సమర్పణ భావమే మా పార్టీ యొక్క ప్రాథమిక సిద్ధాంతం. అంత్యోదయ లక్ష్యంతో సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేర్చాలనే సంకల్పంతో బీజేపీ నిరంతరం కృషి చేస్తోంది అని పేర్కొన్నారు. అలాగే, సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే మహావాక్యాల స్ఫూర్తితో వికసిత్ భారత్ సాధన దిశగా పార్టీ అప్రతిహతంగా ముందుకు సాగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువచ్చాయని ఆయన వెల్లడించారు. దేశాన్ని శక్తివంతమైన, స్వయం సమృద్ధి గల భారత్‌గా తీర్చిదిద్దడమే బీజేపీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చింతకుంట్ల లక్ష్మమ్మ
## మృతి బాధాకరం

-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్



**దేవరకొండ ( డివిజన్)05 ఏప్రిల్ మహా ప్రభ :**
దేవరకొండ మండలం ఇద్దంపల్లి గ్రామానికి చెందిన చింతకుంట్ల లక్ష్మమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఇద్దంపల్లి గ్రామంలో లక్ష్మమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....లక్ష్మమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట మాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నూతగంటి రఘు, ధర్మారెడ్డి, కొమ్ము ఉదయ్, తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ ఏప్రిల్ 5 ( మహాప్రభ)**
దేవరకొండ నియోజకవర్గం లో ని నేరడుగొమ్ము మండలం చిన్నమునిగల్ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ - శ్రీలత ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు ౹ఎచీ రెడ్డి, కౌన్సిలర్ కేతావత్ రుప్లా నాయక్,చెన్నారం సర్పంచ్ తులసీరామ్ నాయక్ , బొడ్డుపల్లి కృష్ణ,కేతావత్ హరిలాల్ నాయక్ , కేతావత్ లాలు నాయక్,నాగార్జున నాయక్, తదితరులు ఉన్నారు.

## ఏసుక్రీస్తు పునరుద్దాన పండగలు



**దేవరకొండ ఏప్రిల్ 5 ( మహాప్రభ**
దేవరకొండ పట్టణంలో ఆదివారం పునరుద్దాన పండుగలు ( హ్యాపీ ఈస్టర్) ను పురస్కరించుకొని పట్టణంలోని ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో ఘనంగా క్రైస్తవులు భక్తిశ్రద్ధలు కలిగి ప్రార్థనలు నిర్వహించారు.



స్థానిక బాప్టిస్ట్ చర్చిలో గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ జోసెఫ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు ప్రభువుల వారు మరణించి సమాధి చేయబడి మూడవ రోజున తిరిగి లేచాడని ఈ విధానమనే ఈస్టర్ పండగానే దీనినే పునరుద్దానమని తెలియపరిచారు. క్రీస్తు ప్రభువు వారు నిన్న వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని సమస్త ప్రజలతో సమాధానము కలిగి ఉండాలని తెలియపరచాలని వివరించారు క్రీస్తు అనగా అభిశక్తులని తెలియపరిచారు. స్థానిక ఒలివల ప్రార్థన మందిరంలో పాస్టర్ డేవిడ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తులకు శు భాకాంక్షలు తెలిపారు, బెతిస్తా పెంతుకోస్తు మందిరంలో పాస్టర్ అబ్రహం దైవ సందేశం అందించి అందరికీ క్రీస్తు బోధలు శుభవచనాలు తెలిపారు. మిషన్ కాంపౌండ్ లోని ఎంబి జాయిన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ వేణు ప్రత్యేక ప్రార్థనలు జరిపి క్రీస్తు బోధనలు తెలియపరిచారు. అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొని యేసుక్రీస్తు సమాధి గెలిచి లేచాడని జయ ధ్వనులు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు. విశ్వాసులు. రాజేష్. బ్రదర్ రాకేష్. ప్రభు. పైలట్ అభిరామ్. సంధ్య. మిరియం. ఇస్సాకు. లాధరస్. జెస్సికా. లాబాన్. ప్రణయ్. రాజ్ కుమార్. స్టాలిన్ పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం ప్రేమ విందు లో పాల్గొన్నారు. గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ యూత్ భక్తులందరికీ సహాయ సహకారాలు అందించారు.

## జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



**దేవరకొండ ఏప్రిల్ 5( మహాప్రభ )**
ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు కంబాలపల్లి వెంకటయ్య మాట్లాడుతూ, దేశానికి బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను అనుసరించాలని సూచించారు. సామాజిక సమానత్వం. న్యాయం కోసం జీవితాంతం కృషిచేసిన మహానేత అని అన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని. ప్రతి ఒక్కరూ వాటిని ఆచరణలో పెట్టాలని తెలిపారు. దేశ నిర్మాణంలో ఆయన పాత్ర కీలకమైందని. ఆయన చూపిన మార్గంలో నడిస్తే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యేసయ్య. కొండ్రపల్లి రమేష్. పొట్ట ప్రభు. చందు నాయక్. నవీన్. శివ. హరీష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రయాణ ప్రాంగణంలో నిండు గర్భిణి డెలివరీ



**శివంపేట, ఏప్రిల్ 5(మహాప్రభ) :**
శివంపేట మండలం,దొంతి ప్రయాణ ప్రాంగణంలో రాజస్థాన్ వలస కూలి అయిన మంజుల పురిటి నొప్పులతో బాధపడుతూ తూప్రాన్ ఆరోగ్య కేంద్రానికి వెళ్ళడానికి దొంతి బస్ ప్రయాణ ప్రాంగణం వద్ద వేచి ఉన్న సమయంలో,పక్కనే ఉన్న గ్రామస్తులు మున్ని బేగం,షకీరాబేగం,ముబిన బేగం,గోరి బేగం, పరిస్థితి నీ గమనించి పురుడు పోయడంతో పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగింది.కాలనీవాసులు దగ్గరుండి ఆమె బాగోవులు చూసి మానవత్వం తో ఆదరించారు తర్వాతి సమయంలో తూప్రాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో,ఆరోగ్య కేంద్రం అంబులెన్స్ సిబ్బంది విచ్చేసి,తూప్రాన్ లోని ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లడం జరిగింది.తల్లి పాప క్షేమంగా సురక్షితంగా ఉన్నారు.మగ్దంపూర్ గ్రామంలోని ఎనిమిదవ వార్డులో జరిగిన సంఘటన మానవసే మాధవ సేవగా భావించి కాలనీవాసులు నిండు బాలాంతకు పురుడు పోయడం జరిగింది.వీరిని గ్రామస్తులు అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన యతిన్ ట్రస్ట్


**శివంపేట,ఏప్రిల్ 5(మహాప్రభ):**





శివంపేట మండలం, లింగోజిగూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద యతిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని యతిన్ ట్రస్ట్ చైర్మన్ మెగావత్ రవి నాయక్ ఏర్పాటు చేశారు. రవి నాయక్ మాట్లాడుతూ మానవసేవ మాధవసేవ అని,గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందించడం లక్ష్యంగా,యతిన్ ట్రస్ట్ సేవలు కొనసాగుతాయని,గ్రామానికే పరిమితం కాకుండా మండలానికి జిల్లా వ్యాప్తంగా యతిన్ ట్రస్ట్ సేవలు కొనసాగుతాయి అని తెలిపారు.అనుభవజ్ఞులైన వైద్య బృందంచే గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి,ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అమృత అశోక్ గౌడ్, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు,నాయకులు అరవింద్ గౌడ్,రాజు,రమేష్,శేఖర్, శ్రీనివాస్,మెగావత్ రమేష్,గ్రామ పెద్దలు రాయిని రాములు,వెంకటేష్ గౌడ్,ఎరుకలి ఎల్లం,రాయిని యాదగిరి,రామావత్ గేమియా చెంది దుర్గయ్య గ్రామ యువకులు గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## సివిల్ సప్లై అధికారుల తనిఖీ



**దేవరకొండ ఏప్రిల్ 5( మహాప్రభ)**
దేవరకొండ నియోజకవర్గం లోని గుండ్లపల్లి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గల రేషన్ షాపులను తనిఖీ చేశారు ఈ తనిఖీల్లో రేషన్ సర్కుల్లో భారీగా వ్యత్యాసాలు ఉన్నట్లు డిటి మూబిన్ తెలిపారు. రికార్డుల ప్రకారం ఉండాల్సిన నిల్వలకు, షాపులలో ఉన్న సరుకులలో తేడా ఉండటం నిబంధనలు ఉల్లంఘన కింద అధికారులు సదరు రేషన్ షాపులు సీజ్ చేశారు. అనంతరం డీలర్పై 6-A కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేద ప్రజలకు అందాల్సిన సరుకులు సక్రమంగా అందే విధంగా రేషన్ షాపులు సక్రమంగా సమయానుకూలతలను పాటిస్తూ ప్రజలకు న్యాయం చేయాలని వారు సూచించారు.

## ఎంపీ రఘునందన్ రావు ని కలిసిన రామాయంపేట మున్సిపల్ చైర్మన్

**రామాయంపేట - మార్చ్ 5 ( మహాప్రభ )**
మెదక్ ఎంపీ రామనందనరావును మర్యాదపూర్వకంగా రామాయంపేట మున్సిపల్ చైర్మన్ లావణ్య గజవాడ నాగరాజు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు,రామాయంపేట అభివృద్ధి పనుల కొరకు కొన్ని చర్చలు చేశారు,అలాగే రామాయంపేటలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు



చేయాలని ఆయనను కోరారు మరియు. రామయంపేట ను కాంటెస్ట్ తీసుకొచ్చే ప్రయత్నం చేయించాలని వారు వారికి విజ్ఞప్తి చేశారు. దీనికి ఆయన స్పందించి ఇలాంటి అభివృద్ధికైనా రామాయంపేటలకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు.

## శ్రీనగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఫాగింగ్ కార్యక్రమం.



**గడ్డిఅన్నారం, -5. ఏప్రిల్ (మహాప్రభ)**
గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ తన సొంత ఖర్చుతో చేపట్టిన ఫాగింగ్ కార్యక్రమం నేడు శ్రీనగర్ కాలనీలో ముమ్మరంగా కొనసాగింది. భవాని ప్రవీణ్ కుమార్ స్వయంగా శ్రీనగర్ కాలనీలోని ప్రతి గల్లీలో తిరుగుతూ ఫాగింగ్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా దోమల సమస్యతో ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ నివాసితులు మాట్లాడుతూ, మా సమస్యను గుర్తించి తన సొంత నిధులతో గల్లీ గల్లీ తిరుగుతూ సేవ చేస్తున్న ప్రవీణ్ కుమార్ నిబద్ధత అభినందనీయం అని కొనియాడారు. శ్రీనగర్ కాలనీలో దోమల నివారణ కోసం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ స్వచ్ఛందంగా ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానికులు అభినందనలు తెలిపారు.

## హిందూ సమ్మేళన కరపత్రిక ఆవిష్కరణ ఘనంగా నిర్వహణ.





**కొత్తపేట డివిజన్ - 5 ఏప్రిల్ (మహాప్రభ)**
కొత్తపేట డివిజన్ పరిధిలోని ప్రసన్న మహంకాళి దేవాలయం మరియు ఆంజనేయ స్వామి ఆలయంలో మారుతీనగర్, కొత్తపేటలో జరగబోయే హిందూ సమ్మేళన కార్యక్రమంకు సంబంధించిన కరపత్రిక ఆవిష్కరణ మహోత్సవాన్ని శనివారం సాయంత్రం 5:30 గంటలకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ నాయకోటి పవన్ కుమార్ హాజరై, హిందువులంతా ఏకమై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ ఐక్యతతోనే ధార్మిక కార్యక్రమాలు విజయవంతమవుతాయని, అందరూ కలిసి పాల్గొని ఈ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు, స్థానిక నాయకులు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏప్రిల్ 18, 2026న సాయంత్రం 5:30 గంటలకు మారుతీనగర్, కొత్తపేటలో నిర్వహించబడనున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించి కరపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ సమ్మేళనంలో ప్రాంతీయ భక్తులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# నర్సాపూర్ లో మెగా జాబ్ మేళా విజయవంతం



**నర్సాపూర్ ఏప్రిల్ 5 (మహాప్రభ):**
మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతమైంది. ఈ కార్యక్రమం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. జాబ్ మేళాలో పాల్గొన్న యువతలో మొదటి రోజునే ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ మేళాకు హాజరై అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. వందలాది మంది యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## మాతుసంగెం లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

-ఏమ్మెల్యే మదన్మోహన్ రావు



**గాంధారి ఏప్రిల్ 5 (మహాప్రభ)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం మాతు సంగెం గ్రామంలో స్థానిక ఏమ్మెల్యే మదన్ మోహన్, గారి కృషితో సుమారు 20 లక్షల నూతన సీసీ రోడ్ పనులు ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మదోజి వందన-బల్వంత్ రావు, ఉప సర్పంచ్ బుచ్చి స్వామి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వజీర్ ముకుందరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగసాని శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మదోజి శంకర్ రావు, గ్రామ విడిసి చైర్మన్ కళ్యాంపేట్ సాయిలు, వార్డ్ మెంబెర్స్ నిరడి బలరాజ్, చిర్ర సంతోష్, వజీర్ సంగరావు, పట్లోళ్ల రాంచందర్ రావ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### బెతెస్థ గాస్పల్ మినిస్ట్రీస్‌లో భక్తి శ్రద్ధలతో ఈస్టర్ ఆరాధనలు

**మంథని,ఏప్రిల్ 5 (మహాప్రభ)**
క్రైస్తవుల పవిత్ర పండుగ అయిన ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెతెస్థ గాస్పల్ మినిస్ట్రీస్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.యేసు క్రీస్తు పునరుత్థానాన్ని స్మరించుకుంటూ విశ్వాసులు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బల్లా రాధన కూడా నిర్వహించారు.అలాగే క్రీస్తు ప్రేమను ప్రతిబింబించే విధంగా ప్రేమ విందు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రాంతీయ క్రైస్తవులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి,శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించి ఈస్టర్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రసంగించిన పాస్టర్ మోజెస్,ఈస్టర్ పర్వదినం శాంతి,ప్రేమ,క్షమ అనే గొప్ప సందేశాలను మానవాళికి అందిస్తుందని తెలిపారు..

## పద్మశాలి ఆఫీసియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం (పోపా)



**దేవరకొండ ( డివిజన్) 05 ఏప్రిల్ మహాప్రభ :**
పద్మశాలి ఆఫీసియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నల్గొండ సర్వసభ్య సమావేశంలో ఇటీవల జిల్లాలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో గెలుపొందిన పద్మశాలి కౌన్సిలర్స్, ఛైర్మెన్లను దేవరకొండ నుండి పున్న శైలజ వెంకటేశ్వర్లు, చండూరు కోడి శ్రీనివాసులును పోపా అధ్యక్షులు రావిరాల నర్సయ్య, కార్యదర్శి, కోశాధికారి శాలవాలతో సత్కరించినారు. ఇట్టి సమావేశం శ్రీ బృగువంశీ వృద్ధాశ్రమం నూతన భవనంలో జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఏడు కోట్ల అంచనాతో పద్మశాలి వృద్ధాశ్రమం, విద్యార్థులకు వసతి గృహము ఏర్పాటు జరుగుతుంది, ప్రస్తుతానికి రెండు అంతస్తులు పూర్తి అయినది అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ పోపా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పగిడిమర్రి సత్యమూర్తి, అంకం చంద్రమౌళి, వనం పులిరాజు అందరు పోపా అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గం,సభ్యులు పాలుగొన్నారు. భవన పూర్తి చేయుటకు దాతలు ముందుకు రావలసినదిగా కోరినారు.

## నర్సాపూర్ నియోజకవర్గ బూత్ లెవెల్ ఇన్చార్జిగా గాలి అనిల్ కుమార్



**శివంపేట,ఏప్రిల్ 5(మహాప్రభ):**
శివంపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకాంచి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్ కు పార్టీ అధిష్టానం కీలక బాధితులు అప్పగించిన సందర్భంగా మెదక్ జిల్లా నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం బూత్ లెవెల్ కోఆర్డినేటర్గా గాలి అనిల్ కుమార్ ను నియమించినందుకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వంటి పలు ముఖ్యులకు మరియు , తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గంలో బీసీ బిడ్డగా గాలి అనిల్ కుమార్ నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరో ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్ద పీట వెయ్యడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, అన్నివర్గాల ప్రజలకు సముచితమైన స్థానం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకాంచి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పూలమాల కార్యక్రమం



**శివంపేట, ఏప్రిల్ 5(మహాప్రభ):**
శివంపేట మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కుల గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జాగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘనంగా పూలమాల కార్యక్రమం నిర్వహించారు. యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువ సభ్యులు , గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆర్థిక సహాయం

-ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్



**గాంధారి ఏప్రిల్ 5 (మహాప్రభ)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గండివేట్ గ్రామంలో ఆపదలోఉన్న కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం రూ.5000/- అందించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేశ్వర్, సర్పంచ్ అనూష సంతోష్, గ్రామపెద్దలు, గండివేట్ గ్రామానికి చెందిన ఉప్పు రాజు, తండ్రి సాయిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

**తూప్రాన్, ఏప్రిల్ 5 (మహాప్రభ)**
మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద బాబు జగ్జీవన్ రావు జయంతోత్సవాల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ మరియు అంబేద్కర్ సంయుక్త సంఘాల నాయకులు. ముందుగా బస్టాండు నుండి నరసాపూర్ చౌరస్తా వరకు డీజే చప్పుల మధ్య భారీ ర్యాలీగా వెళ్లారు. బాబు జగ్జీవన్ రావ్ అందరి వాడని పార్టీలకతీతంగా కులాలకతీతంగా పాల్గొని నివాళులు అర్పించారు. అంబేద్కర్ సంఘ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గజ్జల కృష్ణ, ప్రధాన కార్యదర్శి మన్నె భాను నేతృత్వంలో భారీ ఏర్పాట్ల మధ్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను రాజకీయ పార్టీ పరంగా భారతదేశ ఉప ప్రధానిగా ఎన్నికై దళితులకు ఎనలేని సేవలు అందించారని మహనీయుల సేవలు మరువలేని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్



సంఘ నాయకులు మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్, ఉపాధ్యక్షులు సర్గల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సర్గల నరసింహులు, ఏర్పుల సాయి ప్రసాద్, కోరబోయిన ప్రవీణ్, సామల అశోక్, పసుల నరసింహులు, విశిష్ట అతిథులు పలేర్ల రవీంద్ర గుప్తా, మున్సిపల్ కౌన్సిలర్లు, నాగరాజు గౌడ్, వైస్ చైర్మన్ భర్త కొక్కొండ కాశిరెడ్డి, చెలిమెల రాములు, జైపాల్ రాథోడ్, బైరం సత్య లింగం, సాంఘిక సేవకుడు శ్రీనివాస్ చారి, సతీష్ చారి, సర్గల ప్రవీణ్, అంబేద్కర్ యువజన సంఘ నాయకులు, యువకులు, భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# బిజినెస్

## అరుదైన మైలురాయి చేరుకున్న అమూల్.. ఏడాదిలో లక్ష కోట్ల వ్యాపారం




దేశంలో డైరీ ఉత్పత్తుల్లో అగ్ర సంస్థగా ఉన్న అమూల్ అరుదైన ఘనత సాధించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష కోట్ల వ్యాపార సంస్థగా నిలిచింది. ఈ ఏడాది సంస్థ ఏకంగా 11 శాతం వృద్ధి సాధించింది. అమూల్.. గుజరాత్‌కు చెందిన సంస్థ. ద గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (జీసీఎంఎంఎఫ్) సంస్థ అమూల్ బ్రాండ్‌తో వ్యాపారం నిర్వహిస్తుంటుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 11 శాతం వృద్ధితో, లక్ష కోట్లకుపైగా వ్యాపారాన్ని నిర్వహించినట్లు సంస్థ తాజాగా ప్రకటించింది.ఈ సంస్థ ఇంతకుముందు 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.90,000 కోట్ల వ్యాపారం సాధించింది. ఇప్పుడు దీన్ని అధిగమించి, భారీ లాభాలతో లక్ష కోట్లు దాటింది. అమూల్.. దేశంలో టాప్ డైరీ బ్రాండ్‌గా కొనసాగుతోంది. ఈ సంస్థ దాదాపు 1,200 రకాల ఉత్పత్తుల్ని మార్కెటింగ్ చేస్తోంది. ఆధునిక వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తన మార్కెటింగ్ వ్యూహాల్ని మార్చుకుంటూ వస్తోంది. ఈ ఫెడరేషన్‌లో 18 జిల్లా కో ఆపరేటివ్ సంస్థలు కూడా సభ్యత్వం కలిగి ఉన్నాయి. భారీ లక్ష?్యన్ని చేరుకున్న సందర్భంగా జీసీఎంఎంఎఫ్ చైర్మన్ అశోక్‌భాయ్ చౌదరి స్పందించారు. లక్షలాది మంది వినియోగదారులు, నిరంతరం శ్రమించే 36 లక్షల మంది రైతుల నమ్మకం కారణంగా ఈ విజయం సాధ్యమైందన్నారు. జీసీఎంఎంఎ సంస్థ దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా అతిపెద్ద డైరీ సంస్థ. ఇందులో 36 లక్షల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. పాలు, పాల ఉత్పత్తుల్ని 50కిపైగా దేశాల్లో విక్రయిస్తోంది. స్పెయిన్ సహా యూరప్ దేశాల్లో, అమెరికాలోనూ వ్యాపారం చేస్తోంది. రోజూ 31 మిలియన్ లీటర్ల పాలను సేకరిస్తోంది. సంవత్సరానికి 24 బిలియన్ల ప్యాకెట్లు విక్రయిస్తోంది. వీటిలో పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, ఐస్ క్రీమ్ వంటి పలు పదార్థాలున్నాయి.

## బంగారం కొనాలనుకునే వారికి అలర్ట్..

**హైదరాబాద్, విజయవాడలో తులం ఎంతుందంటే..?**

బంగారం, వెండి ధరలు నాన్ స్టాప్‌గా పెరిగి రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే.. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధంతో బంగారం, వెండి ధరలు లక్షా 60వేల మార్క్ దాటాయి.. అయితే.. ఇటీవల తగ్గిన బంగారం ధరలు.. మళ్లీ పెరుగుతూ వస్తున్నాయి.. ఈ క్రమంలోనే.. బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. ఆదివారం (ఏప్రిల్ 5, 2026 ) ఉదయం ఆరు గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి

-24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,50,930గా ఉంది.

-22 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ.1,38,350 గా ఉంది.



వెండి కిలో ధర రూ.2,50,000 గా ఉంది.

అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..

హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,50,930, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,38,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,55,000 ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,50,930, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,38,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,55,000 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,51,080, 22 క్యారెట్ల ధర రూ.1,38,500 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,50,000 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,50,930, 22 క్యారెట్ల ధర రూ.1,39,500 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,50,000 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,52,180, 22 క్యారెట్ల ధర రూ.1,39,500 ఉంది. వెండి కిలో ధర రూ.2,55,000 లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,50,930, 22 క్యారెట్ల ధర రూ.1,38,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,50,000 లుగా ఉంది.

## సుజుకీ సరికొత్త స్కూటర్.. ప్రారంభ ధర రూ 1.01 లక్షలు

**న్యూఢిల్లీ,**

ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ సుజుకీ మోటర్‌సైకిల్... దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను తీసుకొచ్చింది. నూతన బర్గ్‌మ్యాన్ స్ట్రీట్ పేరుతో విడుదల చేసిన ఈ ఈ స్కూటర్ రెండు రకాల్లో లభించనున్నది. ఈ స్కూటర్ ప్రారంభ ధర రూ.1,01,944గా నిర్ణయించిన సంస్థ... గరిష్ఠంగా రూ.1,13,200కి విక్రయించనున్నది. ఈ ధరలు న్యూఢిల్లీ షోరూంనకు సంబంధించినవి.2026 సంవత్సరానికిగాను విడుదల చేసిన ఈ మాడల్‌లో నూతన డ్యూయల్ ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్స్, స్టోరేజ్‌ను 21.5 లీటర్ల




నుంచి 24.6 లీటర్లకు పెంచింది. యూఎస్‌బీ చార్జింగ్, 4.2 ఇంచుల టీఎఫ్‌టీ , కీలెస్ సిస్టమ్, 124 సీసీ ఇంజిన్, సింగిల్ సిలిండర్ 8.2 బీహెచ్‌పీల శక్తినివ్వనున్నది. గంటకు 60 కిలోమీటర్ల వరకు వేగంతో ప్రయాణించనున్న ఈ స్కూటర్‌ను యువతను దృష్టిలో పెట్టుకొని పలు మార్పులు చేసింది.

# స్పోర్ట్స్

## సొంతగడ్డపై ఆర్సీబీకి భారీ విజయం..!

**డేవిడ్ సిక్సర్ల మోతకు అల్లాడిన సూపర్ కింగ్స్..**

సొంత ఇలాకాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గర్జించింది. చిన్నస్వామి స్టేడియంలో బ్యాటర్ల ఊచకోతకు, బౌలర్ల వికెట్ల వేట తోడవ్వగా ఆర్సీబీ పరుగులతో భారీ విజయం సాధించింది. టిమ్ డేవిడ్(70 నాటౌట్), దేవ్‌దత్ పడిక్కల్(50) మెరుపులతో కొండంత స్కోర్ కొట్టిన బెంగళూరు.. పవర్ ప్లేలోనే చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓటమి అంచుల్లోకి నెట్టింది. టాపార్డర్ కుప్పకూలిన చోట సర్ఫరాజ్ ఖాన్(50), ప్రశాంత్ వీర్(43)లు బ్యాట్ ఝులిపించారు. ఆఖర్లో జేమీ ఓవర్టన్(37) ధనాధన్ ఆడినా సరిపోలేదు. ఫలితంగా చెన్నై ఖాతాలో హ్యాట్రిక్ ఓటమి చేరింది.పంతొమ్మిదో సీజన్‌లో రికార్డు స్కోర్ బాదిన ఆర్సీబీ వరసగా రెండో విజయం నమోదు చేసింది. చిన్నస్వామి స్టేడియంలో ప్రత్యర్థి నిర్దేశించిన కొండంత లక్ష్యాన్ని చూసి నీరుగారిపోయిన సూపర్ కింగ్స్ ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేదు. బౌలర్లు విఫలమైన చోట బ్యాటర్లూ 'మేము ఆడలేమంటూ' చేతులెత్తేశారు.



జాకబ్ డఫ్ఫీ వేసిన తొలి ఓవర్లో సిక్సర్ బాదిన రుతురాజ్ గైక్వాడ్(7) సులువుగా వికెట్ ఇచ్చేయగా.. గత మ్యాచ్‌లో అర్ధ శతకంతో రెచ్చిపోయిన ఆయుష్ మాత్రే(1)ను భువనేశ్వర్ ఔట్ చేశాడు. భారీ స్కోర్ బాకీ పడిన సంజూ శాంసన్ మరోసారి నిరాశపరుస్తూ 9 పరుగులకే వెనుదిరిగాడు.

**సర్ఫరాజ్ మెరిసినా..**

డఫ్ఫీ, భువనేశ్వర్‌ల విజృంభణతో 30 కే మూడు బిగ్ వికెట్లు పడిన వేళ సర్ఫరాజ్ ఖాన్(50), ఇంప్యాక్ట్ సబ్ కార్తిక్ శర్మ(6)లు బౌండరీలతో స్కోర్ బోర్డును నడిపించారు. అయితే.. కృనాల్ పాండ్యా(2-36) ఒకే ఓవర్లో వీరిద్దరని పెవిలియన్ పంపి చెన్నైని మరింత కష్టాల్లోకి నెట్టాడు. శివం దూబే(18) కాసేపు అలరించాడంతే. ప్రశాంత్ వీర్(43), జేమీ ఓవర్టన్(37)లు ఆర్సీబీ బౌలర్లను ప్రతిఘటించారు. స్కోర్ 100 దాటించి ఆరో వికెట్‌కు 57 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని డైవింగ్ క్యాచ్‌తో పాటిదార్ విడదీశాడు. కాసేపటికే ఓవర్టన్ ఇన్నింగ్స్ ముగియగా.. సీఎస్కే 207 పరుగులకే పరిమితమైంది.

**ఆ ఇద్దరూ.. ఆకాశమే హద్దుగా**

సొంత గడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బ్యాటర్లు పూనకాలు వచ్చినట్టే చెలరేగారు. ఓపెనర్లు శుభారంభమివ్వగా.. దానికి రెండింతలు అన్నట్టు మిడిలార్డర్ బ్యాటర్లు సుడిగాలి ఇన్నింగ్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ల భరతం పట్టారు. ఫలితంగా ఈ సీజన్‌లో అత్యధిక స్కోర్ నమోదు చేసింది ఆర్సీబీ. పవర్ ప్లేలోనే విరాట్ కోహ్లీ(28) ఔటైనా.. దేవ్‌దత్ పడిక్కల్(50) జతగా ఫిలిప్ సాల్ట్(46) స్కోర్ బోర్డును ఉరికించాడు. అర్ధ శతకానికి చేరువైన సాల్ట్‌ను దూబే వెనక్కి పంపాడు.

## అప్పుడే ఐపీఎల్ బరిలోకి ధోనీ.. హింట్ ఇచ్చిన సీఎస్కే సారథి..!




పంతొమ్మిదో సీజన్‌లో బోణీ కోసం నిరీక్షిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్‌కు మరో షాక్. అనుభవజ్ఞుడు, మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ (మీా ఐఫ్ట్రశీఅఱ) రెండు వారాల కంటే ఎక్కువ రోజులే ఐపీఎల్‌కు దూరమయ్యే అవకాశముంది. చిన్నస్వామిలో ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్ టాస్ సందర్భంగా ధోనీ గురించి చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(=భ్బతీఖుఐ +ఖఱఎఖుఐ) కీలక విషయం వెల్లడించాడు.ఐపీఎల్ ఆరంభ నుంచి ఆడుతున్న ధోనీ ఈసారి ఇంకా మైదానంలోకి దిగలేదు. టోర్నీ మొదలై వారం కావొస్తున్నా తాలా పునరాగమనంపై ఉత్కంఠ కొనసాగుతోంది. మొదట రెండువారాలే అందుబాటులో ఉండదని సూపర్ కింగ్స్ యాజమాన్యం చెప్పినా.. ఆ సమయం మరింత పెరిగేలా కనిపిస్తోంది. స్వయంగా ఆ జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ టాస్ సందర్భంగా ధోనీ గురించి బిగ్ అప్డేట్ ఇచ్చాడు.'ధోనీ నెమ్మదిగా కోలుకుంటున్నాడు. కొన్నిసార్లు మరింత సమయం పట్టొచ్చు. అతడు మ్యాచ్ ఆడేందుకు సిద్దంగా ఉంటే కచ్చితంగా ఆడిస్తాం. అయితే.. అందుకు కాస్త టైమ్ పట్టేలా ఉంది' అని గైక్వాడ్ తెలిపాడు. కెప్టెన్‌గా ఐదు ట్రోఫీలు కట్టబెట్టిన ధోనీ గైర్హాజరీలో సీఎస్కే పరాజయాల పరంపర కొనసాగుతోంది. తొలి పోరులో రాజస్థాన్ రాయల్స్.. రెండో మ్యాచ్ పంజాబ్ ధాటికి చెన్నై తేలిపోయింది.ఈ నేపథ్యంలో ఆదివారం ఆర్సీబీతో మ్యాచ్ కోసం టీమ్ బస్సులో ధోనీ కెప్టెన్, జట్టు సభ్యులతో కలిసి చిన్నస్వామికి వచ్చాడు. దాంతో.. వారంలోపు తాలా ఫిట్‌నెస్ సాధించి.. మ్యాచ్‌కు సిద్ధమయ్యే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి.

## చెత్త రికార్డులో రోహిత్ సరసన చేరిన అభిషేక్ శర్మ..!

**స్పోర్ట్స్ డెస్క్**

హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా(ఆదివారం) లఖ్‌నవూతో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ సంచలనం అభిషేక్ శర్మ ఓ చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఒకే ఏడాదిలో అత్యధిక సార్లు సున్నా పరుగులకే వెనుదిరిగిన భారత ఆటగాళ్ల జాబితాలో రోహిత్ శర్మ , సంజు శాంసన్ సరసన అభిషేక్ నిలిచాడు. ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే...టాస్ గెలిచిన లఖ్‌నవూ కెప్టెన్ రిషబ్ పంత్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన సన్ రైజర్స్ ఇన్నింగ్స్ ఆరంభం నుంచే తడబడింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలపై భారీ అంచనాలు ఉన్నప్పటికీ, మహ్మద్ షమీ అదిరిపోయే వ్యూహంతో వారిని దెబ్బతీశాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ చివరి బంతికే షమీ వేసిన 'స్లోయర్' డెలివరీని అర్థం చేసుకోవడంలో అభిషేక్ పూర్తిగా విఫలమయ్యాడు. బంతి బ్యాట్ అంచుకు తగిలి షార్ట్ థర్డ్ దిశగా వెళ్లగా, అక్కడ ఉన్న మనిమారన్ సిద్ధార్థ్ అద్భుతమైన డైవ్‌తో క్యాచ్ పట్టాడు. దీంతో అభిషేక్ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు.ఈ డకౌట్‌తో అభిషేక్ శర్మ ఒకే సంవత్సరం(2026)లో ఆరోసారి సున్నాకే అవుట్ అయ్యాడు. గతంలో 2018లో టీమిండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ, 2024లో సంజు శాంసన్ కూడా ఒకే ఏడాదిలో ఆరు సార్లు డకౌట్ అయ్యారు. తాజాగా ఈ యువ ఓపెనర్ కూడా వారి సరసన చేరి అభిమానులను నిరాశపరిచాడు.



సన్ రైజర్స్ తరఫున ఐపీఎల్‌లో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఆటగాళ్ల జాబితాలో రషీద్ ఖాన్ (9), భువనేశ్వర్ కుమార్ (5) తొలి రెండు స్థానాల్లో నిలిచారు. 4 డకౌట్లతో అభిషేక్ శర్మ మూడో స్థానంలో ఉన్నాడు.







## టొవినో థామస్ 'పల్లిచట్టంబి'
# తెలుగు ట్రైలర్ విడుదల

మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'పల్లిచట్టంబి' . వరల్డ్ వైడ్ ఫిలిమ్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా సినిమా నుంచి తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.ఇక ట్రైలర్ చూస్తుంటే.. చారిత్రక నేపథ్యంలో సాగే సినిమా అని తెలుస్తుంది. ఇందులో టొవినో థామస్ ఒక మాస్ మరియు పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నారు. 19వ శతాబ్దపు కేరళ సామాజిక పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నారని అర్థమవుతోంది. 'క్వీన్', 'జన గణ మన' వంటి సెన్సేషనల్ హిట్స్ అందించిన డిజో జోస్ ఆంటోనీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా. కయాడ్‌లోహార్ కథానాయికగా నటిస్తుంది. 'పల్లిచట్టంబి' అంటే ఆ కాలంలో ఒక ప్రాంతానికి రక్షకుడిగా ఉన్న వ్యక్తి అని అర్థం. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ మరియు హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

## అందంతో గత్తరలేపిన రాజాసాబ్ ముద్దుగుమ్మ రిద్ధి కుమార్..

అందాల ముద్దుగుమ్మ రిద్ధి కుమార్.. ఈ అమ్మడు రాజ్ తరుణ్ హీరోగా నటించిన లవర్ అనే సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసింది. లవర్ సినిమాలో అందం, అభినయంతో కట్టిపడేసింది రిద్ధి కుమార్. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమాలో కీలకపాత్రలో కనిపించింది.ఈ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా తన నటనతో ఆకట్టుకుంది ఈ చిన్నది. రాధేశ్యామ్ సినిమాలో ఒక చిన్న పాత్రలు తళుక్కున మెరిసింది ఈ ముద్దుగుమ్మ. రాధేశ్యామ్ సినిమాలో అర్చరీ ప్లేయర్ గా కనిపించింది. ఈ బ్యూటికి అనుకున్నంతగా అవకాశాలు కూడా టాలీవుడ్ లో రావడం లేదు.ఇటీవలే ప్రభాస్ హీరోగా నటించిన రాజా సాబ్ సినిమాలో నటించింది. రాజా సాబ్ సినిమాలో ఓ హీరోయిన్ గా నటించింది కానీ ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. రాజాసాబ్ సినిమాలో గ్లామరస్ గా కనిపించి కవ్వించింది ఈ సుందరి. కానీ తెలుగులో పెద్దగా ఆఫర్స్ అందుకోలేకపోతుంది. అలాగే అటు మలయాళంలోనూ వరుస ఆఫర్స్ వస్తున్నాయి. తాజాగా ఈ బ్యూటీ లేటేస్ట్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. నెట్టింట గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ కవ్విస్తుంది. కెరీర్ తొలినాళ్లలో ఈబ్యూటీ గ్లామర్ రోల్స్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదు. దీంతో ఈ భామకు అవకాశాలు అంతగా రావడం లేదని టాక్ వినిపిస్తుంది. ప్రస్తుతం గ్లామర్ రోల్స్ లోనూ కనిపిస్తూ మెప్పిస్తుంది రిద్ధి కుమార్.




## బర్త్‌డే స్పెషల్..
## 'మైసా' నుంచి రష్మిక వైల్డ్ లుక్ పోస్టర్




నేషనల్ క్రష్ రష్మిక మందన్న పుట్టినరోజు (ఏప్రిల్ 5) సందర్భంగా ఆమె నటిస్తున్న తాజా చిత్రం 'మైసా' నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా నుంచి రష్మికకు సంబంధించిన ఒక ఇంటెన్స్ అండ్ వైల్డ్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. 'ఆమె తన మనోహరమైన రూపంతో మనసులను దోచుకుంది... తన హుందాతనంతో అందరినీ గెలుచుకుంది... ఇప్పుడు ఆమె కేవలం రౌద్రంతో మన ముందుకు రాబోతోంది. ఎప్పటికీ అద్భుతంగా ఉండే రష్మికకు 'మైసా' టీమ్ తరపున పుట్టినరోజు శు భాకాంక్షలు. థియేటర్లలో ఆమె రౌద్ర ప్రదర్శనను చూడటానికి సిద్ధంగా ఉండండంటూ' చిత్రబృందం రాసుకోచ్చింది.ఈ పోస్టర్‌లో రష్మిక మునుపెన్నడూ లేని విధంగా చాలా 'రా అండ్ రస్టిక్' లుక్‌లో కనిపిస్తోంది. ముఖంపై రక్తపు చారలు, గాయాలతో ఉన్నప్పటికీ.. ఆమె కళ్ళలో కనిపిస్తున్న పట్టుదల మరియు తీవ్రత ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రంలో రష్మిక ఒక పవర్‌ఫుల్ గోండు తెగకు చెందిన మహిళగా నటిస్తున్నట్లు సమాచారం. ఇది ఒక ఫిమేల్ సెంట్రిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ సినిమాతో రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ భారీ పాన్-ఇండియా చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 2026 లోనే ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## రాయలసీమ
# అభిమానులతో రణబాలి




వివాహానంతరం విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి నటిస్తున్న చిత్రం 'రణబాలి'. 19వ శతాబ్దంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కి రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది సెప్టెంబర్ 11న విడుదల కానున్నది. తాజాగా ఈ సినిమా అనంతపూర్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకున్నది. ఈ సందర్భంగా అక్కడి స్థానికులు, అభిమానులు బైక్ ర్యాలీని నిర్వహించి, నూతనజంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల పట్ల అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫ్యాన్‌మీట్‌లో రాయలసీమ అభిమానులను విజయ్ దేవరకొండ కలుసుకొని ఆనందంగా గడిపారు. రాయలసీమకు ఎప్పుడు వచ్చినా సొంతూరుకి వచ్చిన అనుభూతి కలుగుతుందని విజయ్ దేవరకొండ అన్నారు. ఇందులో విజయ్ దేవరకొండ 'రణబాలి' అనే యోధుడిగా నటిస్తుండగా, అతని భార్య జయమ్మగా రష్మిక మందన్న కనిపించనున్నది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com